# భోగి, సంక్రాంతి,కనుమ పండగల శుభాకాంక్షలు

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**జగిత్యాల ప్రతినిధి,జనవరి 13 :** జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన తెలిపారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు జీవితాలను ప్రారంభించాలని కోరారు.పంట చేతికి వచ్చిన ఆనందంలో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆకాంక్షించారు. పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా జరుపుకుంటూనే భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. కొత్త ఏడాదిలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగలు జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.


17వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం జనవరి 14 2026 పేజీలు 8


# సమ్మక్క సారలమ్మ జాతరకు 3 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం

**-రాష్ట్ర మంత్రులు అడ్లూరి, సీతక్క**





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 13 :** తెలంగాణ రాష్ట్రం లో మేడారం లో జరగబోయే సమ్మక్క సారల మ్మ జాతరకు ఈ సారి దాదాపు 3 కోట్ల మందిభక్తులు హాజరయ్యే అవకాశం ఉందని ఈ జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించేందుకు రూ.250 కోట్లకుపైగా నిధులతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ జరుగుతున్నట్లు రాష్ట్ర మంత్రు లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రి సీతక్కలు పేర్కొన్నారు. ఈనెల 28వ తేదీ నుండి 31 వరకుఈ జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయ(సీతక్క )మేడారం జాతరపై మంగళవారం డా. బీ ఆర్ అంబేద్కర్ సచివాలయం లో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో వీరు పాల్గొని మాట్లాడారు.గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని మంత్రి అడ్లూరి వివరించారు.సమ్మక్క, సారలక్క జాతరను కుంభమేళా కుమించి అద్భుతంగా నిర్వహించి,రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ మహాజాతరనువిజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారి ఒక బాధ్యతగా తీసుకుని,ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు.ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు, జాతరకు వచ్చే భక్తులు సులభం గా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు,బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారు లను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్ర ణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలుచేయాలని సూచించారు.ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయం తో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేద న్నారు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతం గాఏర్పాటుచేయాలనితెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్లు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతోపనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణ పై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు.శానిటేషన్,తాగునీరు ,రవాణా,భద్రతలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణం గా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాల కు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి

-2లో

# కరీంనగర్‌లో కట్టుదిట్టమైన భద్రత

**-కరీంనగర్ బస్టాండ్ మరియు ఆర్టీసీ కార్గో పార్సెల్ కేంద్రంలో తనిఖీలు**
**-తనిఖీల్లో పాల్గొన్న పోలీసు జాగిలం - లియో**



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్,జనవరి 13 :** కరీంనగర్ కమిషనరేట్ ప్రజల రక్షణ, శాంతి భద్రతలు, మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కరీంనగర్ పోలీసులు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశామని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.దీనిలో భాగంగా, నగరంలోని రద్దీ ప్రాంతాలలో పోలీసులు విస్తృతస్థాయిలో, పోలీసు జాగిలాలతో తనిఖీలు, ప్రధాన కూడళ్ళలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాలను అరికట్టడానికి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల కదలికలను గుర్తించడానికి ఈ తనిఖీలు ఉపయోగపడతాయని సీపీ తెలిపారు.ఈ భద్రతా చర్యలకు వాహనదారులు, ప్రజలు సహకరించాలని కరీంనగర్ పోలీసులు

-2లో

# గర్భిణీలకు ఏ.ఎన్.సీ చెకప్‌లపై దృష్టి సారించాలి

**-అందుబాటులో ఉండాలి వైద్యం అందించాలి**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-వీర్నపల్లి పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 13 :** గర్భిణీలకు ఏఎన్సీ చెకప్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వీర్నపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ.ఎన్.సీ నమోదు, ఎన్.సీ.డీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు.వ్యాక్సిన్ గది,ల్యాబ్, ఫార్మసీ,తదితర వాటిని పరిశీలించారు. మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో గర్భిణీ స్త్రీల ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.



## సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**-కలెక్టరేట్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు**


**చురకలు విలేకరి,జగిత్యాల ప్రతినిధి,జనవరి 13 :** సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మహిళా ఉద్యోగినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కేవలం సంప్రదాయ ముగ్గులకే పరిమితం కాకుండా, పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కారం) చట్టం - 2013 అనే సామాజిక ఇతివృత్తంతో (థీమ్) ఈ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ దంపతులు పాల్గొని, మహిళా ఉద్యోగినులు వేసిన ముగ్గులను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు భోగి, సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపుల నిరోధక చట్టం యొక్క గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్ పి.పి.టి ప్రెజెంటేషన్ ద్వారా పీఓఎస్హెచ్ చట్టం-2013 యొక్క ప్రాముఖ్యతను, ఫిర్యాదుల పరిష్కార విధానాలను వివరించారు. ప్రతి సంస్థలో అంతర్గత కమిటీల ఏర్పాటు ఎంత ఆవశ్యకమో అధికారులకు, ఉద్యోగులకు వివరించారు. సృజనాత్మకతతో పాటు, చట్టం యొక్క అర్థాన్ని ముగ్గుల ద్వారా చాటిచెప్పిన విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు: థీమ్ ఆధారంగా ఉత్తమ ముగ్గులు వేసిన వారికి అందించారు. పోటీలో పాల్గొన్న మహిళా ఉద్యోగినులందరికీ జిల్లా కలెక్టర్ బహుమతులు పంపిణీ చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు

## 3 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం

**మొదటి పేజీ తరువాయి...**సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు,భక్తులుపాటించాల్సి న సూచనలపై విస్తృతస్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచా రాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ఏరియాల లో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలుకల్పించా లని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతంమేడారంలో జరుగుతున్నజాతరఏర్పాట్లు, పురోగతి తదితరవిషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శుల ను కోరారు.ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో,యాప్,వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావులు ఆవిష్కారించారు.

## కరీంనగర్లో కట్టుదిట్టమైన భద్రత



**మొదటి పేజీ తరువాయి...**విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ మొబైల్ నంబర్ 8712670744 అబశ్రీశ్రీకు తెలియజేయాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనరేట్ కి చెందిన పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు

**-రాష్ట్రమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 13 :** వ్యవసాయ యాంత్రి కరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి లో మద్దతు ఇస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో 10 సంవత్సరాల తరువాత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆలోచనతో సంక్రాంతి పండగ సంద్భంగా యంత్ర లక్ష్మి పథకంలో మంథని సబ్ డివిజన్( మంథని,ముత్తారం,రామగిరి,కమాన్ పూర్) రైతులకు రూ.58.38 లక్షల వ్యయంతో 703యూనిట్లను (సోమ వారం) రాత్రి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శివకిరణ్ గార్డెన్స్‌లో లబ్ది దారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి (డిఎఓ)శ్రీ బత్తిని శరీనివాస్, సహాయ సంచాలకులు ( ఎడిఏ)శ్రీమతి అన్జనీ మిశ్రా,మంథని, కమాన్పూర్ ఎ.ఎమ్సి.చైర్మన్లు కుదుదుల వెంకన్న, వైనాల రాజు,టిజిఇఆర్సి సలహా కమీటి సభ్యులు శశిభూషణ్ కాచే,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు శుభాకాంక్షలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** ముగ్గుల పోటీల విజేతలకు అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ శుభాకాంక్షలు తెలియజేశారు. విజేతలకు ఆయన బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ గ్రామంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ అంగోత్ రవి కుమార్ నాయక్ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ కుల, మతాలకతీ తంగా నిర్వహించేటువంటి కార్యక్రమం లో భాగంగా తెలంగాణ తెలుగు సాంప్రదాయపరంగా సంక్రాంతి పండుగకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీలలో పాల్గొనడం జరిగిందని ఈ పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలకు బహుమతులు అంతర్గాం తహశీ ల్దార్ తూము రవీందర్ పటేల్, మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి, ఎంపీఓ బైరి వేణుమాధవ్, ఏపీఎం సదానందం చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో టి టి ఎస్ అంతర్గాం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్,ఉప సర్పంచ్ ఉషా,వార్డు మెంబెర్స్, అంతర్గాం తహశీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్, ఎపిఎం సదానందం,సీ సీ సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, పెండ్యాల మహేష్, మహిళలు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో జోరుగా ముగ్గుల పోటీలు

**-పాల్గొన్న మహిళలు**

**-విజేతలకు బహుమతులు**

**అందజేసిన సర్పంచ్‌లు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 13 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్,రాచర్ల గొల్లపల్లి, హరి దాస్ నగర్,గ్రామాల్లో సర్పంచ్‌లు దోమ్మాటి నర్సయ్య,కొండ రమేష్ గౌడ్, సిర్రం నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.విజేతలకు నగదుతో పాటు బహుమతులను అందించారు .నారాయణ పూర్‌లో మొదటి విజేత తాడూరి రోజారాణికి 1500 రూపా యల పారితోషకంతో పాటు బహుమతి ని అందించారు రెండవ బహుమతి పంతంగి కావ్య 1000 రూపాయల నగదుతో పాటు బహుమతి అందించా రు మూడవ బహుమతిగా దుంపేనా నిమిషాకు 500 రూపాయలతో పాటు బహుమతిని అందించారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నారాయణపూర్ గ్రామ సర్పంచ్ దొమ్మటి నర్సయ్య పంచాయతీ కార్యదర్శి ఎండి జాఫర్,ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,వార్డు మెంబర్లు నారాయణపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**గొల్లపల్లి గ్రామంలో** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 26 మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి దాసరి నాగరాణి కి గొర్రె మల్లేష్ యాదవ్ వార్డు సభ్యులు మిక్సీ గ్రైండర్ రెండవ బహుమతి చేపూరి శివాని కి మున్నూరు రామచంద్రం వార్డు సభ్యులు రైస్ కుక్కర్ మూడవ బహుమతి చేపూరి వెన్నెల కి పాశం పావని- హరీష్ వార్డ్ సభ్యులు డిన్నర్ సెట్ అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ పొన్నాల మణెమ్మ, వార్డు సభ్యులు దాసరపు సంగీత,దండు పద్మ, బైరి అరుణ జ్యోతి, కొండ పరశు రాములగౌడ్, దాసరి లావణ్య, అందే దేవరాజు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, బిల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు మహిళా సంఘాలు యువజన సంఘాలు విద్యార్థినిలు పాల్గొన్నారు గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉపసర్పంచ్ పొన్నాల మనమ్మ పాలకవర్గానికి సంక్రాంతి సంబరాలు సందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

**హరిదాస్ నగర్లో**

హరిదాస్ నగర్ గ్రామంలో సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ గారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ లు నిర్వహించడం జరిగింది. గ్రామ ఆడపడుచులు అందరూ ఐక్యంగా సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొ నడం జరిగింది. పోటీల్లో గెలుపొందిన వారికి నలుగురికి ప్రతామ ద్వితీయ బహుమతులు అందించడం జరిగింది ,ఈ సందర్భంగా సర్పంచ్ సిర్రం నాగరాజు యాదవ్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆడపడుచు లు నాయకులుపాలకవర్గం పాల్గొన్నారు.





# ప్రొసీడింగ్స్ పత్రాలను అందించిన కోరుట్ల ఎమ్మెల్యే

**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 13 :** బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కే.ఆర్. సురేష్ రెడ్డి సహకారంతో కోరుట్ల పట్టణంలోని 9వ వార్డులో గల పీరీల మసీదు అలాగే 28వ వార్డులో గల పోచమ్మ దేవాలయానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు ఈ సందర్భంగా పీరీల మసీదుకు రూ. 1,50,000/- (ఒక లక్ష యాభై వేల రూపాయలు), పోచమ్మ దేవాలయానికి రూ. 1,50,000/- (ఒక లక్ష యాభై వేల రూపాయలు) చొప్పున మొత్తం రూ. 3,00,000/- (మూడు లక్షల రూపాయలు) విలువ గల ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే సంజయ్



అందచేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచి రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా అందలేదని తెలిపారు అయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యుల సహకారంతో నియోజకవర్గానికి అవసరమైన నిధులను తీసుకువచ్చి ప్రజలకు సేవలందిస్తున్నామని చెప్పారు ఈ నిధుల మంజూరుకుసహకరించిన బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కే.ఆర్. సురేష్ రెడ్డికి ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# రైతు రిజిస్టర్ ఐడి కార్యక్రమం

**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 13 :** కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో మంగళవారం రైతు రిజిస్ట్రీ (రైతు ID) నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నాగమణి సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా రైతురిజిస్ట్రీ (రైతు ID)కి నమోదు చేసుకో వాలని సూచించారు రైతు ×ణ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలన్నీ అనుసంధానించ బడతాయని వివరించారు ఇకపై కేంద్ర



ప్రభుత్వం అమలు చేసే పథకాలను పొందాలంటే రైతు ×ణ నమోదు తప్పనిసరి అని తెలిపారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయిల్ పామ్ పంట సాగును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు గత సీజన్ మాదిరిగానే ఆయిల్ పామ్ మొక్కలపై 90 శాతం రాయితీ డ్రిప్ వ్యవస్థపై 80 నుంచి 100 శాతంవరకు రాయితీ అందిస్తారని తెలిపారు అదేవిధంగా సాగు ఖర్చుల నిమిత్తం ఎకరానికి రూ. 4,200లను ప్రభుత్వం అందజే స్తుందని పేర్కొన్నారు మండలంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణితో పాటు గ్రామ సర్పంచ్ జంగా భూలక్ష్మి దేవేందర్ ఉపసర్పంచ్ లత మారుతి రైతులు ఏఈవో పాల్గొన్నారు

# హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**-బీజేపీ నేత పల్లేని దేవేందర్ రావు**

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 13 :** హుజురాబాద్ పట్టణ సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం కల్పించాలని ఆ పార్టీ సీనియర్ నేత పల్లేని దేవేందర్ రావు అన్నారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో బి ఆర్ ఎస్ కు అవకాశం కల్పించినప్పటికీ అనుకున్న స్థాయిలో హుజురాబాద్ ను అభివృద్ధి చేయలేదని అయన



ఆరోపించారు. ఇప్పటికి శివారు కాలనీలు అభివృద్ధి చెందలేదని, విలీన గ్రామాల్లోనూ.. అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉందన్నారు. వరంగల్ - కరీంనగర్ రహదారి అధ్వాన్నంగా ఉందని,ప్రజలు,వ్యాపారాలు, వాహన దారులు ఇబ్బంది పడుతున్నారని అయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే.. హుజురాబాద్ రూపురేఖలు మారుస్తామని అయన హామీ ఇచ్చారు. ఇంటిగ్రేటేట్ వెజిటేబుల్ మార్కెట్ పూర్తి చేస్తామని, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడాకారుల కోసం స్టేడియం నిర్మిస్తామని,అలాగే విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం అతిపెద్ద లైబ్రరీ నిర్మిస్తామని, కోతుల బెడదను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని, మోడల్ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తామని, కొత్త పార్కులను నిర్మిస్తామని, ఆటోనగర్, కమ్యూనిటీహాలు కూడా నిర్మిస్తామని అయన స్పష్టం చేసారు. బీజేపీకి ఒక్కసారి అవకాశం కల్పించాలని, జాతీయవాదం, దేశ రక్షణ కోసం, సనాతన ధర్మ పరిరక్షణకు అభివృద్ధికి, వికాసానికి బీజేపీకి యువత, మహిళలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

### నియోజకవర్గ ప్రజలకు భోగి సంక్రాంతి

# శుభాకాంక్షలు తెలిపిన కౌశిక్, ఈటల ప్రణవ్

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 13 :** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ నేత ప్రణవ్ భోగి, మకర సంక్రాంతి, కనుమ శు భాకాంక్షలు తెలిపారు. మంగళవారం వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడుతూ.. భోగి, సంక్రాంతి రైతులకు, తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు సంబంధించిన పండుగలని, రైతులు, ప్రజలు, మహిళలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రైతులకు మంచి పంటలు పండాలని, పాడి సుభిక్షంగా




ఉండాలని ఆకాంక్షించారు.

## ఛలో ఖమ్మం పోస్టర్ ఆవిష్కరణ




**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 13 :** కోరుట్ల పట్టణంలోని సి. ప్రభాకర్ భవన్‌లో సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చలో ఖమ్మం పోస్టర్‌ను ఆవిష్క రించారు ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి ఎండి. ముక్రం మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలో భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు ఈ బహిరంగ సభకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాలు అలాగే పలు దేశాల నుంచి నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున తరలి వస్తారని చెప్పారు ఈ చారిత్రాత్మక సభను విజయవంతంచేయడానికి కోరుట్ల నుంచి పార్టీ నాయకులు వివిధ రంగాలకు చెందిన కార్మికులు భారీ సంఖ్యలో ఖమ్మం తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కమిటీ నాయకులు ఎండి. మౌలానా చెన్న శ్రీనివాస్ సమీర్ గని హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 13 :** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల



సంజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమం నిర్వహిం చారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ ఏడవ వార్డుకు చెందిన డా. సుధాకర్ 24వ వార్డుకు చెందిన నీలి శ్రీనివాస్‌తో పాటు సుమారు 30 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై యువకులు పార్టీలో చేరడం సంతోషకరమని పేర్కొన్నారు పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.

## మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులుగా గండ్ర ప్రతాప్ రావు



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జనవరి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గా వెల్గటూర్ గ్రామ ఉప సర్పంచ్ గండ్ర ప్రతాప్‌రావు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఉపాధ్యక్షులుగా శాఖాపూర్ గ్రామానికి చెందిన బోడకుంటి అశోక్‌ను ఆయాగ్రామాల ఉపసర్పంచ్‌లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన ప్రతాప్‌రావు మాట్లాడుతూ ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని తెలిపారు. ఎన్నికైన వారిని పలువురు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ కారోబార్ మృతిపట్ల సంతాపం



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జనవరి 13 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలకేంద్ర గ్రామపంచాయతీ కారోబారుగా 55 సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన ఎలగందుల లక్ష్మీరాజం (లచ్చయ్య పంతులు) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందడం పట్ల గ్రామస్థులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలం కారోబార్‌గా పని చేసి ప్రజలకు సహాయ సహకారాలు అందించి,అందరితో అన్యోన్యంగా,ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరించే ఎలగందుల లక్ష్మీరాజం మరణం తీరని లోటని,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్థులు పేర్కొన్నారు.

## సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది

**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు, విలేఖరి,జగిత్యాల టౌన్,జనవరి 13 :** సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణం శ్రీ కోదండ రామాలయం సన్నిధిలో సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగువారి ప్రత్యేక పండుగలలో ఒకటని, సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గులు బొబ్బమలు పిండి వంటకాలు పతంగులు గుర్తుకు వస్తాయన్నారు. ఇది ప్రకృతిని, వ్యవసాయాన్ని, కుటుంబాన్ని, సంప్రదాయాలను ఒకే చోట కలిపే పండుగ అని, ఈ మూడు రోజుల పండుగ అందరికి సుఖం, సంతోషం, ఆరోగ్యం మరియు సౌభాగ్యం అందించాలని, ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, శుభ భవిష్యత్తును అందించాలని మనసారా ఆకాంక్షిస్తూ జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అనురాధ, ముప్పల జలజ, రజిత, దీక్షిత, భారతి, రూప, సంధ్య, సంధ్య స్పందన నాగరాణి సరోజ శైలజ కవిత సునీత రాణి, మంజుల, అరుణ, లక్ష్మీ, భార్గవి, కృష్ణవేణి, లావణ్య, శ్రీదేవి, శ్వేత, కళావతి, గాయత్రి, శిరీష, శ్రీమేధ తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ ఘాట్ రోడ్డుకు మోక్షం

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో పనులు ప్రారంభం**



**చురకలు, విలేఖరి,జగిత్యాల టౌన్,జనవరి 13 :** త్వరలో జరగబోయే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతరను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం బీర్పూర్ ఘాట్ రోడ్డు మరమ్మతు పనులు వేగంగా మొదలయ్యాయి. బీర్పూర్ గ్రామ రోడ్డులోని మైసమ్మ గుడి సమీపంలో ఘాట్ రోడ్డు తీవ్రంగా దెబ్బతినడంతో, జాతర సమయంలో వివిధ జిల్లాల నుండి వచ్చే వేలాది మంది భక్తులకు ప్రయాణ ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను బీర్పూర్ గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్ స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. భక్తుల ఇబ్బందులను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులతో మాట్లాడారు. రోడ్డు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పనులు వేగవంతంగా సాగుతున్నాయి భక్తుల, బీర్పూర్ మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, తాను కోరిన వెంటనే సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు బీర్పూర్ గ్రామ ప్రజల తరపున బీర్ పూర్ సర్పంచ్ ఎలమట్ల హరీష్ కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తపేటలో ఘనంగా ముగ్గుల పోటీలు

**-బహుమతులు అందజేసిన మంత్రి అడ్లూరి సతీమణి**



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జనవరి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం కొత్తపేట గ్రామపంచాయతీ ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్క రించుకొని మంగళవారం గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకుముగ్గుల పోటీ నిర్వహించారు. ఈకార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి పాల్గొని ముగ్గులపోటీల్లో విజేతలుగా నిలిచిన నాయిని పద్మ కు ప్రథమ బహుమతి 9 గ్రాముల వెండి, గంగదరి జయశ్రీ కి ద్వితీయ బహుమతి 6గ్రాముల వెండి, కొత్తపెల్లి స్వప్నకు తృతీయగా బహుమతిని అందజేశారు. అలాగే ముగ్గులపోటీలోపాల్గొన్న మహిళ లందరికి ప్రోత్సాహక బహుమతుల ను జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడు గ్రామ పంచాయతీ ఆవరణలో అందజేయ నున్నట్లు గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల నే ఉద్దేశంతో గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంతాకుమారిని శాలువా తోసన్మానిం చారు. ఈకార్యక్రమంలోగ్రామఉపసర్పం చ్ క్రాంతి, వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు అంగ న్వాడీ టీచర్, ఏఎన్ఎం ఆశ వర్కర్, ఫీల్డ్ అసిస్టెంట్స్ గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిఫెన్స్ డ్రైవింగ్‌పై అవగాహన సదస్సు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 13 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటలకు కోరుట్లలో "ూతీతీఱజవ ూశ్రీఱజవ" అనే ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు మాట్లాడుతూ కోరుట్ల మండలంలోని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు తగ్గించ డంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు పోలీసులు సూచిస్తున్న ట్రాఫిక్ నిబంధనలు సలహాలను తప్పనిసరిగా పాటించాలని ముఖ్యంగా డిఫెన్స్ డ్రైవింగ్పై అవగాహన పెంపొందించు కోవాలని కోరారు. బైక్‌పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించా లని తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలాగే అధిక వేగంతో వాహనాలు నడపడం ప్రమాదకరమని యువతను ఉద్దేశించి స్పష్టంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డీటీ ఆర్య మీడియా మిత్రులు సుమారు 200 మంది యువకులు పాల్గొన్నారు కార్యక్రమానికి సంబంధించి ఎస్ఐ ఎం. చిరంజీవి వివరాలు వెల్లడించారు.

# రాజారాంపల్లి వారసంతలో రోడ్డు భద్రత అవగాహన

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 13 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి వారసంతలో "అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ మంగళవా రం నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ.శ్రీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదా లనివారణలో భాగంగాతెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమం లో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగా హన కల్పించారు. ముఖ్యంగా హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించకూ డదని వివరించారు. రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, ఇతర రోడ్డు వినియోగదారుల ప్రాణాలను కాపాడు కోవచ్చని, ప్రమాదాలనివారణ, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన




జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అందరూ విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, రోడ్డు భద్రతను సామూహిక బాధ్యతగా తీసుకుని "అరైవ్ అలైవ లక్ష్యాన్ని సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు, కొనుగోలు, వాహనదారులు గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేమంగా మీ గమ్యస్థానానికి చేరండి : ఎస్ఐ సుధీర్ రావు

**-యువత క్రీడాల పట్ల ఆసక్తి పెంచుకోవాలి**

**రోడ్డు భద్రతలపై యువతకు అవగాహన**



**చురకలు, విలేఖరి,రాయికల్, జనవరి 13 :** ప్రజలు ప్రయాణాల సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి క్షేమంగా మీరు గమ్యస్థానానికి చేరాలని ఎస్ఐ సుధీర్ రావు అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలో యువత, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులకు అరైవ్ ఎ లైవ్ రోడ్డు ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు.రాయికల్ పట్టణంలో నిర్వహిస్తున్న రాయికల్ లోకల్ క్రికెట్ టీం క్రీడాకారులకు క్యాప్ లను అందించి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వాహనాల చోదకులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు వినియో గించాలని సూచించారు.పరిమితికి మించి ఓవర్ లోడు ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల దీనస్థితిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున,మండల పంచాయతీ అధికారి సుష్మ,ఎస్సై దేవేందర్ నాయక్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, నాయకులు కొయ్యేడి మహిపాల్,కొల శ్రీనివాస్, తురగ శ్రీధర్ రెడ్డి, రాకేష్ ,ప్రసాద్, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గోదా రంగనాథస్వామి కళ్యాణం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 13 :** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదా రంగనాథ స్వామి కల్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సంహిత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో నారాయణపురం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గొల్లపల్లి బొప్పాపూర్‌లో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి ఆలయాలలో సోమవారం గోదా రంగనాథ స్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిద్యాలు మోగుతుండగా భక్తుల గోవింద నామస్మరణతో అర్చక స్వాములు అమ్మవారి కల్యాణాన్ని





ఘనంగా నిర్వహించారు.అంతకు ముందే ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలకరించి కల్యాణ వేదికపై ఆశీనులను చేశారు.అమ్మవారి పాశురాన్ని ప్రవచనం చేశారు.అర్చక స్వాములు నవీన్ చార్యులు,వేణుగోపాలచార్యులు కల్యాణ తంతును నడిపించారు. కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం భక్త జనాలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గుండం సుధాకర్ రెడ్డి,సర్పంచి ఎలగందుల నరసింహులు ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, ఆలయ ప్రతి నిధులు మేగీ నరసయ్య నందికిషన్ ముత్యాల ప్రభాకర్ రెడ్డి వెంకట నరసింహారెడ్డి శామంతుల అనిల్ కుమార్ బొమ్మ కంటి రవీందర్ గుప్తా, బొమ్మ కంటి రాజయ్య గుప్తా, పారిపెల్లి రాంరెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి,సనుగుల ఈశ్వర్,జితేందర్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## "స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారం"

# అందుకున్న డా.వాసరవేణి పర్శరాములు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 13 :** ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన తెలుగు ఉపన్యాసకులు, సాహితీవేత్త డా. వాసరవేణి పర్శరాములు తెలుగు భాషా సాహిత్యంలో కృషికి గాను "స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారం" హైదరాబాద్లో త్యాగరాయ గానసభలో అందుకున్నారు. జనవరి 12 న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా త్యాగరాయ గానసభలో ఆదిలీల ఫౌండేషన్ న్యూఢిల్లీ మరియు జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డా.వాసరవేణి పర్శరాములు తెలుగు భాషా సాహిత్యంలో కృషికి గుర్తింపుగా "స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారం"ను అందించారు. పర్శరాములు ఇప్పటికే తెలుగు సాహిత్యంలో చుక్ చుక్ రైలు,చల్ చల్ గుర్రం, చిర్రగోనె, నారుమడి,చెట్టిరుక, ఓస్వార్థ రాజకీయనాయకుల్లారా!, మట్టిలో మాణిక్యం, చైతనమూర్తి,కర్రెద్దు, పరశురామ తెలుగు బాల శతకం, ఆకుఅలం, తంగెడుచెట్టు, నాన్న చెప్పిన కథలు, గొర్రె పిల్ల, వంగుడు దుంకుడు మొదలగు పుస్తకాలు ఎన్నో రాశారు. బాలసాహిత్యంలో పిహెచ్ డి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు."ఉత్తమ సాహితీవేత్త పురస్కారం,"తెలుగు యూనివర్సిటీ బాలసాహిత్య కీర్తి పురస్కారం"ఎన్నో అవార్డులు అందుకున్నారు.25 సంవత్సరాలుగా తెలుగు భాష బోధిస్తున్నారు.ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల యెల్లారెడ్డిపేటలో తెలుగు బోధిస్తున్నారు. ముచ్చటగా మూడోసారి ముద్రణ పొందిన డా.వాసరవేణి పరశురాం రాసిన "నారుమడి" పుస్తకం అతిథుల చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలచారి, రాష్ట్ర మాజీ బిసి కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, తెలంగాణ ల్యాండ్ ఎక్విజేషన్ ప్రిసైడింగ్ ఆఫీసర్ టి.నర్సిరెడ్డి, మంకెన శ్రీనివాస్ రెడ్డి, డా.ఆదినారాయణ,డా. కేశరాజు రాంప్రసాద్ ,కలిదిండి విశ్వనాథ రాజు, ఇప్పలపల్లి చంద్రహాస్,బడేసాబ్ ,రాజు, శ్రీమతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక న్యాయ వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి,ములుగు జనవరి 13 :** సామాజిక న్యాయ వేదిక క్యాలెండర్ ములుగు జిల్లా కేంద్రం లో ఆవిష్కరించారు.ములుగు జిల్లా సంక్షేమ భవన్ లో సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు బాణాల ప్రభాకర్ అధ్యక్షతన ములుగు జిల్లా బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ తో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. సామాన్య ప్రజల కోసం సామాజిక న్యాయ వేదిక పని చేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాసానీ రామ్మూర్తి, నలువాల నర్సయ్య, అజ్మీరా మంజి నాయక్ లంబాడి న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్ దండోరా న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు యాకన్న మాదిగ కళాకారులు సామల్ నాయక్ విజయ్ బాలాజీ (బబ్లూ) యాదశీడ్ల తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.సామాజిక న్యాయం ప్రధాన ఎజెండాగా సామాజిక తెలంగాణ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని ప్రభాకర్ తెలిపారు.

## నిరుపేద వికలాంగులకు బియ్యం పంపిణీ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 13 :** బుస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ బూసశ్రావణి పుట్టినరోజు సందర్భంగా కన్నాల గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది.కాసర్ల రాజేశ్వరిఏ బుజ్జక్క మొదటి వార్డులో పదిమంది కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయడం జరిగింది.పండగపూట తమకు సంతోషాన్ని ఇచ్చినందుకు బూస శ్రావణి ప్రదీప్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమం ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే పదాన్ని సార్థకం చేసినట్లు అవుతుందని దేవి లక్ష్మీ నరసయ్య అన్నారు.



# సాంప్రదాయ సంస్కృతి, ఐక్యతకు ముగ్గుల పోటీలు

**-సర్పంచ్ ఎలుక అంజనేయులు**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 13 :** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు గారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళ,యువతుల ప్రతిభను ప్రోత్సహించేందుకు,సంస్కృతిని నిలుపుకొవడానికి గ్రామంలో ప్రతిబింబించేలా ఈ ముగ్గుల పోటీ ఏర్పాటు చేశామని, రాజరాజేశ్వర హాస్పిటల్ డాక్టర్ శిరీష,అనిల్,వారి సౌజన్యంతో మొదటి, రెండవ,మూడవ కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు,మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి రాజరాజేశ్వర హాస్పిటల్ డాక్టర్ ఉపేందర్ రావు, శిరీష,అనిల్, శ్రీనివాస్ రెడ్డి బేతి శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,బోయిని శంకరయ్య, పోతుగంటి అనిల్,కొర్రి వంశీ,కనపర్తి చంద్రశేఖర్ భవాండ్ల ప్రవీణ్,బోయిని సతీష్, గ్రామపంచాయతీ కారోబార్ శ్రీనివాస్, పాలకేంద్రం ఛైర్మన్ తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్, నాయకులు గొల్లపెల్లి మల్లేశం,బొంగని రమేష్,దేశిని ఐలయ్య, కనపర్తి బస్వ రాజు,సతయ్య,పోతుగంటి రమేష్ తమ్మనవేని శ్రీనివాస్ కర్ర అనిల్ ,గొల్లపెల్లి తిరుపతి,కాల్వ శ్రీనివాస్, గుజ్జుల తిరుపతి,భాస్కర్ రెడ్డి,రవి పాల్గొన్నారు.



# వైభవంగా సత్య సాయి ప్రేమ వాహిని రథ యాత్ర

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 13 :** సత్య సాయి ప్రేమవాహిని రస యాత్ర రామగిరి మండలంలో మంగళవారం ఊరేగింపు నిర్వహించారు.భగవాన్ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అఖిల భారతదేశం వ్యాప్తంగా నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి ప్రేమ వాహిని రథయాత్ర తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలలో ప్రారంభమై సోమవారం రాత్రి పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్లకు చేరుకొని మంగళవారం ఉదయం భక్తుల సందర్శనార్థం కల్వచర్ల, సెంటనరికాలనీ పురవీధుల గుండా ప్రయాణించగా భక్తులు మంగళహారతి, పూలు, పూలమాలతో స్వాగతించి, టెంకాయలు, పండ్లు ప్రసాదాలు సమర్పించి సత్యసాయి బాబా ఆశీస్సులు పొందారు. 8వ కాలనీ శ్రీ సత్య సాయి సేవా సంస్థ సమితి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో సింగరేణి అడ్రియాలా ప్రాజెక్ట్స్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర్ రావు దంపతులు మొదటి టెంకాయ కొట్టి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థల జిల్లా కార్యవర్గం, సభ్యులు, సమితి కన్వీనర్లు, భజన మండలి, భక్తులు, పెద్దలు, మహిళలు కోలాటంతో, పిల్లలు స్వామివారి సందేశాల ప్లే కార్డుల ప్రదర్శనలు, బాజా భజంత్రీలతో పాల్గొని బయలుదేరగా, నిర్వాహకులు స్వామివారి పటాలు, పుస్తకములు, విభూది, పులిహోరలను భక్తులకు ప్రసాదంగా అందించారు.



# ఏఐఎఫ్టిపి దక్షిణ భారత విభాగంలో మంథని వాసికి చోటు

**-సంయుక్త కార్యదర్శి గా నగేష్ రంగి**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 13 :** హైదరాబాద్‌లో ప్రముఖ టాక్స్ అడ్వకేట్ నగేష్ రంగి ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టిషనర్స్ (ఏఐఎఫ్టిపి)దక్షిణ భారత విభాగం నిర్వాహణ కమిటీలో సంయుక్త కార్యదర్శిగా 2026గా నియమితుల య్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ పదవికి మంథని చెందిన న్యాయవాది జాతీయ స్థాయిలో ఎంపిక కావడం విశేషం.దేశవ్యాప్తంగా వేలాది టాక్స్ ప్రాక్టిషనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏ ఐ ఎఫ్ టి పి వంటి ప్రతిష్టాత్మక జాతీయ సంఘంలో దక్షిణ భారత విభాగంలో సంయుక్త కార్యదర్శి గా పదవి పొందటం ఆనందంగా ఉందని రంగి నగేష్ తెలిపారు. ఈ ఎన్నిక ద్వారా వృత్తిపరమైన నైపుణ్యం, సంస్థాగత అనుభవం, నాయకత్వ ప్రతిభకు జాతీయ స్థాయిలో సంపూర్ణ గుర్తింపు లభించినట్లు భావిస్తున్నారు. గతంలో నగేశ్ రంగి తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా వరుసగా రెండు పర్యాయములు బాధ్యతలు చేపట్టి,సంఘాన్ని సుస్థిరమైన మార్గంలో ముందుకు నడిపించారు. 2025లో సదరన్ జోన్ తెలంగాణ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తించారు.వీరు సంఘ సభ్యుల సంక్షేమం, వృత్తి పరమైన సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో నిరంతర కృషి చేస్తున్నారు. సంఘ అభివృద్ధికి విశేష సేవలు అందించారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల టాక్స్ ప్రాక్టిషనర్ల సమస్యలను ఉన్నత వేదికలపై ప్రస్తావించారు. జీఎస్టి అమలు, చట్టపరమైన మార్పులు, ప్రొఫెషనల్స్ ఎదుర్కొంటున్న సవాళ్లపై అనేక అవగాహన సదస్సులు, శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.వృత్తి పట్ల అపారమైన అంకితభావం, నాయకత్వ సామర్థ్యం, క్రమశిక్షణతో కూడిన నిరంతర సేవలను పరిగణనలోకి తీసుకున్న ఏఐఎఫ్టిపి జాతీయ నాయకత్వం రంగి నగేష్ తో పాటు తెలంగాణకు చెందిన ఖమ్మం జిల్లా వాసి ఉల్లిబోయిన సైదులు 2026--27 కాలానికి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోఆప్టెడ్ సభ్యులు గా వసంత కుమార్ రెడ్డి నియమితులయ్యారు. ఈ ఎన్నిక ద్వారా తెలంగాణ నుండి, జాతీయ స్థాయిలో మరింత ప్రాధాన్యం లభించిందని వృత్తి వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. సదరన్ జోన్ లో వీరితో పాటు తెలంగాణ నుండి టి వి సుబ్బారావు సమన్వయకర్తగా, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా హైదరాబాద్ నుండి విఠల్ రామరాజు, కాట్రగడ్డ నరేంద్రబాబు, కె.నర్సింగ రావు, రమణమూర్తి, బాలకృష్ణ, సమ్మయ్య, దుర్గాప్రసాద్ రావు ఖమ్మం, మల్లికార్జున్ దేవ్ కరీంనగర్, వెంకటరమణ, నల్గొండ తదితరులు ఎన్నికైన్నారు.ఈ నియామకం యువ టాక్స్ ప్రాక్టిషనర్లకు స్ఫూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర టాక్స్ ప్రాక్టీషనర్ల సమస్యలను జాతీయ వేదికపై మరింత బలంగా ప్రస్తావించేందుకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నియామకంతో కష్టపడి పనిచేస్తే జాతీయ స్థాయిలోనూ గుర్తింపు సాధ్యమేనన్న నమ్మకాన్ని బలపరుస్తోందని తెలియజేసారు.



# కొబ్బరి బోండాలు అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న దాసరి దేవయ్య

**-ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు**
**-5000 రూ, ఆర్థిక సాయం అందజేసిన సివిల్ ప్రొటక్షన్ లీగల్ సర్వీస్ రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్ మహమ్మద్ లాలా**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 13 :** అనారోగ్యంతో బాధపడు తూనే కొబ్బరి బోండాలు అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న కడు పేదరికం అనుభవిస్తున్న దళితుడు ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి దేవయ్య కు రాజన్న సిరిసిల్ల జిల్లాసివిల్ ప్రొటక్షన్ లీగల్ సర్వీస్ చైర్మన్ మహమ్మద్ లాలా నీకు నేనున్నానంటూ ముందుకు వచ్చి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజెసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.అంతు చిక్కని వ్యాధితో బాధపడుతున్న దాసరి దేవయ్య సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రహదారి ప్రక్కన రాచర్ల గొల్లపల్లి శివారులోని దుర్గమ్మ గుడి వద్ద కొబ్బరి బొండాలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు, ఆయనకు భార్య రజిత, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు, దాసరి దేవయ్య గత నాలుగు సంవత్సరాల నుండి అంతు చిక్కని వ్యాధిన బారినపడి హాస్పిటల్ల చుట్టూ తిరుగుతూ సుమారు 6 లక్షల రూపాయల వరకు అప్పుల పాలయ్యాడు ఖర్చు పాలయ్యాడు అయిన ఆరోగ్యం మెరుగుపడలేదు, కుటుంబాన్ని పోషించే క్రమంలో ఆరోగ్యం సహకరించక పోయిన కుటుంబ బాధ్యతలు నెత్తిన పెట్టుకొని కొబ్బరి బోండాలు అమ్ముకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.మానవత వాదులు రాజన్న సిరిసిల్ల జిల్లా సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీస్ చైర్మన్ మహమ్మద్ లాలా స్పందించినట్లు స్పందించి దాతలు దేవయ్యకు ఆర్థికంగా ఆదుకొని వారి కుటుంబానికి అండగా నిలువాలని అతని భార్య దాసరి రజిత ఫోన్ పే నంబర్ 9703457212 కు దాతలు సహాయం అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రత్నాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించండి

**-నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 13 :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించని నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందించారు.రామగిరి ఖిల్లాలోని మేడిపల్లి శివారులో 200 ఎకరాల భూములు తీసుకుంటున్నారు. మా గ్రామాభివృద్ధికి సహకరించలని కోరారు.ఇండస్ట్రీయల్ పార్కు కొరకు భూములను తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మా గ్రామం అభివృద్ధి కొరకు నిధులు కేటాయించగలరనీ మనవి. రామగిరి ఖిల్లా రహదారి అయిన రత్నాపూర్-మన్నాల వాడ వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి. రత్నాపూర్ లోని సంజీవనగర్ ఆర్అండ్ బీ రోడ్డు నుంచి వాగుకట్ట మీద నుంచి తులభూమయ్య పొలం మీదుగా రామగిరిఖిల్లాకు వెళ్లే రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి. రత్నాపూర్ గ్రామంలోని కెక్కర్ల శివ ఇంటి ముందు నుండి (పల్లె వాడ) గూడ్ల రమేష్ ఇంటి వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి. రైతుల పొలాలకు వెళ్లే రహదారైన పల్లె మీద నుంచి శ్రీరాంసాగర్ కాలువ మీదుగా తెట్టెకుంట నుంచి ఆర్ఎస్ఐ ఆఫ్ డి/83 ప్రధానకాలువ వరకు మట్టి రోడ్డు అధ్వాన్నంగా మారింది. దీనిని కంకర రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలనీ కోరారు.రాంనగర్ లో వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న లైన్ అధ్వాన్నంగా మారింది. నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేయించగలరు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 13 :** గ్రామాల్లో ఏదైనా విద్యుత్ సమస్య ఉన్నచో వాటి పరిష్కారానికి ప్రజా బాట ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్ పి డి సి ఎల్. డి ఈ ప్రభాకర్ తెలిపారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంగళవారం రోజున నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏదైనా విద్యుత్ సమస్య ఉన్నచో తెలుపాలని కోరారు.డిఈ ప్రభాకర్ ఏడి ఈ వెంకటనారాయణ ఏఈ మహేందర్ రెడ్డి ఎస్ ఎల్ ఐ శ్రీనివాస్,ఎల్ఐ భూమయ్య,ఎల్ఎం శ్రీనివాస్, ఏఎల్ఎం రాజ్ కుమార్ ,హెల్పర్ లక్ష్మణ్ కల్వచర్ల గ్రామంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజాబాట అనే కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి , పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ మరియు కల్వచర్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం మండలంలో ప్రజా బాట





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (అంతర్గాం) జనవరి 13 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం విద్యుత్ శాఖ అసిస్టెంట్ అధికారి శంకర్ మాట్లాడుతూ ఆదేశాల మేరకు ప్రతి ఊరిలో ని గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్యల మీద, విద్యుత్ ద్వారా హాని కలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం వివరిస్తూ మీ గ్రామంలో ఇప్పుడు మాకు వివరించినటువంటి మీ సమస్యలు, మిగతాఎలాంటి సమస్యలు ఉన్న మేము తక్షణమే మీ సమస్యను పరిష్కారం చేస్తామని ప్రజలకు తెలుపటం జరిగిందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారి శంకర్ తెలిపారు. అనంతరం విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఆశ శంకర్ ను గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఉషా, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి అంకం రవి, సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగోత్ రవి కుమార్ నాయక్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ శంకర్, సబ్ ఇంజనీర్, లైన్ ఇన్స్పెక్టర్,లైన్‌మెన్‌లు,గ్రామప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థి శ్రీనితకు సత్కారం



**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి, 13 :** జగిత్యాల జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయుడు అంజయ్య కుమార్తె బొడ్డుపల్లి శ్రీనిత సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రామగుండం వైద్య కళాశాలలో ఈ సంవత్సరం ఫ్రీ సీట్ సాధించిన సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కల్యాణ్ చేతుల మీదుగా అభినందన సత్కారం చేశారు. డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో వైద్య వృత్తి లో ఫ్రీ సీట్ సాధించడం అభినందనీయమని ముందు తరాలకు నీవు స్ఫూర్తి గా నిలవాలని కొనియాడారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ప్రణవ్



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 13 :** వీణవంక మండలం కిష్టంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాలకవర్గాన్ని అభినందించి, ఇదే స్పీడ్‌ను రానున్న రోజుల్లో కొనసాగించాలని భవిష్యత్‌లో గ్రామానికి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. ఇతర పార్టీ నాయకులు హుజురాబాద్ స్థానిక పోరులో కాంగ్రెస్ విజయాన్ని ఆపలేక పోయారని అన్నారు. ఇదే ఉస్తాహాన్ని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చూపిస్తామని ,జమ్మికుంట హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగవేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పల తిరుమల, ఉప సర్పంచ్ మాదాసి సంపత్, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నుండి కొత్తకొండ జాతరకు ప్రత్యేక బస్సులు

**-హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 13 :** భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు, జాతర పురస్కరించుకుని ఈ నెల 14 నుండి 16 వరకు హుజురాబాద్ నుండి ప్రత్యేక బస్సులు నడుస్తాయని హుజురాబాద్ డిపోమేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. పెద్దలకు రూ. 50 పిల్లలకు రూ. 30 బస్ టికెట్ ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డులు కలిగిన భక్తులకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. జాతరకువెళ్ళే భక్తులు బస్సులను వినియోగించుకోవాలని కోరారు. ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక సిబ్బందిని కంట్రోలర్లను నియమించామని, హుజురాబాద్ బస్టాండ్ వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని డిపోమేనేజర్ వివరించారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి పురస్కారాలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల కలెక్టరేట్, జనవరి 13 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సీనియర్ సిటీజెన్లకు సంక్రాంతి పురస్కారాలను, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మంగళవారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షుడు పూసాల అశోక్ రావు, బాలయ్య, ఎం.డి.యాకూబ్, సయ్యద్ యూసుఫ్, సత్యన్నారాయణ, ఎమ్.డి.ఇక్బాల్, సుగుణాకర్ రావు, కరుణ, విజయలక్ష్మి ,జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెంపోందుతుంది

**చురకలు ప్రతినిధి, ధర్మపురి, జనవరి 13 :** క్రీడలతో స్నేహభావం పెంపోందుతుందని రాయపట్నం గ్రామ సర్పంచ్ రాందేని మొగిలి అన్నారు. మంగళవారం సంక్రాంతి సందర్భంగా రాయపట్నం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, పెరుక సంఘ అధ్యక్షుల సహకారంతో యువత మధ్య స్నేహ భావం పెంపొందించాలని ఉద్దేశంతో గ్రామంలోని సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో విన్నర్ రన్నర్ విజయం సాధించిన టీమ్ లకు 10 వేల రూపాయలు ఫ్రిజ్ మనీ రన్నర్ టీం కీ 5 వేల రూపాయలు ప్రైజ్ మనీ అందించారు. ఈ కార్యక్రమంలో రాయపట్నం గ్రామ సర్పంచ్ రాందేని మొగిలి, ఉపసర్పంచ్ చిలుక రామయ్య, పెరుక సంఘ అధ్యక్షులు తనుగుల తిరుపతి, టోర్నమెంట్ ఆర్గనైజర్, గ్రామ యువత పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ పకడ్బందీగా నిర్వహిద్దాం

**-అదనపు ఎస్పీ చంద్రయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 13 :** గడిచిన 13 రోజుల్లో జిల్లాలో 28 మంది పిల్లలను రెస్క్యూ చేసి సిడబ్ల్యూసి ముందు హాజరుపరచగా తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగింది. 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 03 కేసులు నమోదు. మంగళవారం రోజున జిల్లా పోలీస్ కార్యలయంలో అపరేషన్ స్మైల్ టీమ్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో ఉన్న పరిశ్రమలు, హెూటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, మెకానిక్ షాపులు, హెూటల్స్, ఇటుక బట్టిలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఆపరేషన్ స్మైల్ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించిన అదనపు ఎస్పీ. ఈసందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ...బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పి పోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, గడిచిన 13 రోజులలో ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 28 మంది పిల్లలని గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని, 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 03 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఇబో లక్ష్మీ రాజాం, ఏఎచ్ చైర్పర్సన్ అంజయ్య, ఎస్.ఐ లు ఎల్లగౌడ్, లక్పతి, మెడికల్ ఉహెల్త్ నుండి నయుమ్ జహార్, ఏ ఏఎస్ఐ ప్రమీల, మహిళా కానిస్టేబుల్స్ శ్రీలత, ప్రియాంక, కానిస్టేబుల్స్ గంగరాజం, శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ కమిటీలను నియమించండి

**-మంత్రి "కొండా" ను కలిసిన కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 13 :** హుజూరాబాద్ నియోజవర్గంలో ఆయా చోట్ల జరిగే సమ్మక్క-సారక్క జాతరల కమిటీల నియామకం విషయమై హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ మంగళవారం హైదరాబాద్లో దేవాదాయ మంత్రి కొండా సురేఖ ను కలిశారు. హుజురాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలో పలుచోట్ల సమ్మక్క సారలక్క జాతరలు జరుగుతాయని, వేల సంఖ్యలో భక్తులు జాతరకు హాజరవుతారని ప్రణవ్ మంత్రికి వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని దేవాదాయ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అలాగే కమిటీలను నియమించాలని అయన కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించగా ఆమెకు ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధిని చూసి ఒర్వ లేకనే కొప్పుల ఈశ్వర్ విమర్శలు

**-పిసిసి సభ్యులు నంఘనబట్ల దినేష్**

**చురకలు ప్రతినిధి, ధర్మపురి, జనవరి 13 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వ లేకనే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంత్రి లక్ష్మణ్ కుమార్ ను విమర్శిస్తున్నారని పిసిసి సభ్యులు సంగనబట్ల దినేష్ ఆరోపించారు. మంగళవారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు దినేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేశ్, చిలుముల లక్ష్మణ్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ధర్మపురి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఆలోచనలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2009 నుండి 2023 వరకు ఎమ్మెల్యేగా, విప్ గా, మంత్రిగా అధికారంలో ఉన్న కొప్పుల ఈశ్వర్ తాను అభివృద్ధి చెందారే తప్ప, ధర్మపురి మండలానికి చేసిందేమి లేదని విమర్శించారు. మాజీ మంత్రి ఈశ్వర్ మీడియా సమావేశంలో మాట్లాడినవన్ని పచ్చి అబద్దాలేనని ఆన్నారు. ధర్మపురి పట్టణంలో జరిగిన అభివృద్ధి మొత్తం వైఎస్ఆర్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిందేనని తెలిపారు. కమలాపూర్ ఫిల్టర్ బెడ్, ధర్మపురి పట్టణంలోని ముప్పై వడకల ఆసుపత్రి దివంగత మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో మంజూరైనవేనని, అంతేకాకుండా నియోజకవర్గంలో రత్నాకర్ రావు చేసిన అభివృద్ధిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నోసార్లు హయాంలో మంజూరైనవేనని, చెప్పుకున్నారు అంతేకాకుండా నియోజక వర్గంలో రత్నాకర్ రావు చేసిన అభివృద్ధిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నో సార్లు మెచ్చుకున్నారని గుర్తు చేశారు. కొత్తగా రాష్ట్రం ఏర్పడి మిగులు బడ్జెట్తో ఏర్పడి రాష్ట్రాన్ని గత వది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా మొత్తాన్ని ఖాళీ చేసి ఉత్త చేతులతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పగించిందన్నారు. అయినప్పటికీ పేద ప్రజలకు అందించే సంక్షేమ వలాలు, ఉద్యోగ జీతాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెల్తుందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజా సంక్షేమం ఎక్కడ ఆగడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్ల కాలంలో ధర్మపురి పట్టణానికి సుమారు రూ. 70 నుండి 80 కోట్లు మంజూరు చేశారని, అందులో కొన్ని పనులు పురోగతిలో ఉండగా మరి కొన్ని పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నాయన్నారు చేయించారన్నారు. పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణానికి టియుఎఫ్ఐడిసి కింద సుమారు రూ. 15 కోట్లు, పట్టణాభివృద్ధి కోసం మరో రూ. 15 కోట్లు మంజూరు చేయించారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ.22కోట్ల వ్యయంతో అమృత్ పథకం కింద మంచి నీటి ట్యాంకు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. పట్టణంలో 150 నూతన విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి, నూతనంగా ఇండ్లు నిర్మించుకునే వారికి సౌకర్యం చేశామన్నారు. ఎన్నో వందల మంది తెలుగు ఉపాధ్యాయ, ఉపన్యాసకులు, ప్రొపెసర్లను తయారు చేసిన సంస్కృత కళాశాల బిఆర్ఎస్ హయాంలో మూత పడితే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో తిరిగి పుణః ప్రారంబించారన్నారు. 15 వెయిల జనాభ ఉన్న ప్రతీ మేజర్ గ్రామ పంచాయతీ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయాలని చట్టం చేయడం వల్ల ఏర్పడిన 76 మున్సిపాలిటీల్లో ధర్మపురి మున్సిపాలిటీగా ఏర్పడిందే తప్ప దీని కోసం ఈశ్వర్ ప్రత్యేకంగా కృషి చేసిందేమిలేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఫైనాన్స్ ఆమోదం లేని 300 కోట్ల తప్పుడు ప్రెసిడింగ్లు ఇచ్చి ప్రజలు మోసం చేశారని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నరసింహులు రాయపట్నం సర్పంచ్ రాందేని మొగిలి, నాయకులు అప్పం తిరుపతి, జె సుముక్, గుడ్ల రవీందర్, బొల్లారం పోచయ్య, ఒడ్డేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలి

**-పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 13 :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనా దారుడు సహకరించాలి అని పెద్దపెల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. మంగళవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలు “అరైవ్ అలైమ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు పెద్దపల్లిలో నిర్వహించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కల్పించాలనే లక్ష్యంతో, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, రవాణా శాఖ మరియు ఆరోగ్య శాఖలు సంయుక్తంగా “అరైవ్ అలైవ్- 2026” పేరిట రాష్ట్ర స్థాయిలో 10 రోజుల పాటు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఈ



కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు పెద్ద పల్లి పట్టణం లోని జెండా చౌరస్తాలో పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహన దారు లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు దారి తీస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి కారణమవుతుందని హెచ్చరించారు. అలాగే, ఆర్‌టీఓ పెద్దపల్లి మాట్లాడుతూ, వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, వాహనాల ఫిట్‌నెస్‌ను క్రమం తప్పకుండా పాటించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# వరి సాగుకు నీటి విడుదల

**-హర్షం వ్యక్తం చేసిన నందగిరి గ్రామ రైతులు**

**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 13 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నందగిరి గ్రామ రైతుల జీవనాధారం పంటల సాగు చేసుకోవడం. కాలువ, చెరువు నీటితోనే అధిక భూభాగంలో వరి పంట సాగు చేస్తున్నారు. వరి నాట్లు వేసే సమయం ఆసన్నమవడంతో వరి నాట్లు వేసుకోవడానికి నీటి లభ్యత కొరకు వరద కాలువ తూము నుండి నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని



మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు విన్నవించి నట్లు, నందగిరి గ్రామంలోని రైతులు వరి నాట్లు వేసుకోవడానికి ఇబ్బందులు లేకుండా ఉండాలని ఉద్దేశంతో మంత్రి ఆదేశం మేరకు వరద కాలువ తూము నుండి నీటిని విడుదల చేసినట్లు నందగిరి గ్రామ సర్పంచ్ ధనియాల రజిత – సురేష్ మంగళవారం తెలిపారు. ఈ వరద కాలువ నీటితో నందగిరి గ్రామంలోని బంజేరుకుంట, పెద్ద కుంట చెరువులు నుండి రైతులకు నీటి ఇబ్బందులు తొలుగుతాయని నందగిరి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ కు నందగిరి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందగిరి గ్రామ సర్పంచ్ ధనియాల రజిత – సురేష్, ఉప సర్పంచ్ తౌటు శేఖర్, గ్రామ రైతులు ఐలవెని రాజేశం, పోచయ్య, ఇటిక్యాల రాజు, ధనియాల పర్షయ్య, నెల్లి మహిపాల్, ఐలవేణి మల్లేశం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుర్ర సహస్ర జ్ఞాపకార్థంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

**-జ్ఞాపకార్థమైన క్రీడా పోటీలు ఆటగా కాదు సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇస్తాయి**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 13 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కుర్ర కొమరమ్మ కుమారుడు రమేష్, లావణ్య కుమార్తె కుమారి సహస్ర జ్ఞాపకార్థంగా రాణి రుద్రమ దేవి స్టేడియంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరుకల యువత కోసం ఘనంగా నిర్వహించారు. ఆర్గనైజర్లుగా రేవల్లి మహేష్, సార్ల రమేష్, కుర్ర కుమార్ వ్యవహరించారు. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజి జెడ్పీటిసి గంట వెంకట రమణారెడ్డి, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్, లద్నపూర్ పూర్ సర్పంచ్



వనం రామచంద్రరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి కుమారి సహస్ర చిత్రపటానికి నివాళులర్పించి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన మొదటి జట్టు కల్వచర్ల టీమ్ కి రూ. 15,000 నగదు, రెండో జట్టు జమ్మికుంట టీమ్ కి రూ. 10,000 నగదు బహుమతితో పాటు మమెంటోలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ రోజుల్లో కొన్నిచోట్ల ఆడబిడ్డ పుట్టిందనే కారణంతోనే అమానుష ఘటనలు చోటు చేసుకుంటున్న దుర్మార్గమైన పరిస్థితులు మన కళ్ల ముందే కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి కాలంలో తన కుమార్తె సహస్ర జ్ఞాపకార్థంగా తండ్రి రమేష్ ఈ విధంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం సమాజానికి ఒక గొప్ప సందేశమని తెలిపారు. ఆడపిల్లపై గౌరవం, ప్రేమ, బాధ్యతను చాటేలా ఈ కార్యక్రమం నిలిచిందని, కుమారి సహస్ర జ్ఞాపకాన్ని క్రీడల ద్వారా చిరస్థాయిగా నిలిపిన రమేష్‌ను పలువురు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఆడబిడ్డ విలువను చాటుతాయని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.



# ఆయన చూపు సజీవం

**- నేత్రాలను దానం చేసిన కుటుంబం**

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 13 :** మంచిర్యాల జిల్లా చెన్నూరు కు చెందిన జంగ భగవంత రెడ్డి (72) మరణించినా, ఆయన చూపు మాత్రం సజీవంగా ఉంది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మాతంగి కాంప్లెక్స్ లోని సంఘమిత్ర సూపర్ మార్కెట్ నిర్వాహకుడు జంగ సతీష్ తండ్రి భగవంత రెడ్డి నేత్రాలను దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో పని చేసి రిటైర్డ్ అయిన భగవంత రెడ్డి, మంగళవారం తెల్లవారుజామున హైదరాబాద్ కు చికిత్స కోసం తరలిస్తుండగా అకాల మరణం చెందాడు. నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును వస్తుందని, మృతుని కొడుకు సతీష్ కు జర్నలిస్ట్ యూనియన్ పెద్దపల్లి జిల్లా ఎథిక్స్ కమిటీ కో కన్వీనర్ పందిళ్ళ శ్యామ్ సుందర్, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు అవగాహన కల్పించారు. దీంతో తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా సమాజహితం కోసం నేత్రాలను దానం చేయడానికి మృతుని భార్య విజయమ్మ, కొడుకు సతీష్ – సరిత, కూతురు –



అల్లుడు గిరిజ – నవీన్, మనుమడు అక్షిత్ రెడ్డి, మనుమరాళ్ళు అక్షయ, తమన్వీ ముందుకు వచ్చారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని నేత్రాలను సేకరించి, హైదరాబాద్ కు తరలించారు. విషాదంలో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శిసానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెద్దీ అనంతరాములు కవిత, తాడబోయిన రాములు, నూతి సురేష్ కుమార్ తోపాటు ఫౌండేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి, పరిణిధులు కైలాసం, డాక్టర్ సత్తయ్య, రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి.మల్లికార్జున్, ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# కమనీయం...గోదా రంగనాథుల కళ్యాణం



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో మంగళ వారం గోదాదేవి రంగనాథ స్వాముల కల్యాణ వేడుకలు నిర్వహించారు. శేషప్ప కల్యాణ వేదికపై వేద పండితులు బొజ్జా రమేశ శర్మ వైకుంఠ నాథుని,గోదాదేవిని కొలువు దీర్చి భక్తజన సమక్షంలో కళ్యాణాన్ని సనాతన సాంప్రదాయ పద్ధతిలో జరి పించారు. వేద పండితులు రమేశ్ శర్మ వివిధ అంశాల విశేషాల వ్యాఖ్యానం కార్యక్రమానికి మానంగా నిలిచింది. దేవస్థానం ఎసి,ఇఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల మార్గ దర్శకత్వంలో,దేవస్థాన సూప రింటెండెంట్ కిరణ్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ ఆధ్వర్యంలో,అర్చకులు,ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్య, నెరెళ్ళ శ్రీనివాసా చార్య, వంశీ కృష్ణ, రాజగోపాల్, నంబి అరుణ్, వివిధ ఆలయాల అర్చకులు కల్యాణ వేడుకలను నయనానంద కరంగా నిర్వహించారు. శేషప్ప కళా వేదిక పై వైకుంఠ నాథుని, గోదాదేవిని కొలువుదీర్చి భక్తజన మార్గదర్శకత్వంలో, కల్యాణాన్ని సనాతన సాంప్రదాయ పద్ధతిలో, వేద విదులచే జరిపించారు. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాద్యములతో కల్యాణ కార్యక్రమాన్ని ప్రారంభించి, సంప్రదాయ రీతిలో ముందుగా స్వామివారి నిత్యకళ్యాణ మహోత్సవం,స్వస్థి పుణ్యాహవాచనం శ్రీపురుషసూక్తం,లక్ష్మీ సూక్తంతో అభిషేకం,యజ్ఞోపవీత ధారణ, రక్షాబంధనం, మహా సంకల్పం, భాసిక ధారణం, గోత్రనామ ప్రవరలు, కన్యాదానం, మంగళాష్టకములు, గూడ రధారణ, హారతి, మంత్రపుష్పం, కల్యాణ వేడుకలను నయనానంద కరంగా నిర్వహించారు. భక్త జనం తనివి తీరా కాంచి తరించారు.